**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : 28 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాక్‌మెన్ కంపెనీలో తొలగించిన 250 మంది కార్మికులను పనిలో పెట్టుకోవడం గురించి...**

**ఆర్యా!**

శ్రీకాళహస్తి నియోజకవర్గం పంగూరు గ్రామంలో నెలకొల్పబడిన రాక్‌మెన్ కంపెనీ (కార్ల వీల్స్ తయారు చేసే సంస్థ) ఏమాత్రం ముందస్తు సమాచారం లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను ఉల్లంఘించి లాక్‌డౌన్ సమయంలో 250 మంది కార్మికులను తొలగించింది.

గత నెల రోజులుగా కార్మికులు తమ ఆందోళనను పలు రూపాలలో వెల్లడి చేస్తూ, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినా న్యాయం జరగలేదు.

మన రాష్ట్రంలో పరిశ్రమలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు కేటాయించాలని తమరు చట్టం తెచ్చారు. పరిశ్రమ చుట్టుపక్కల 25 గ్రామాలకు చెందిన 250 మంది స్థానిక కార్మికులను తొలగించినా సంబంధిత శాఖలు పట్టించుకోకపోవటం న్యాయంకాదు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి ఉద్యోగాలు కొనసాగిస్తూ స్థానికులను తొలగించడం అన్యాయం. స్థానిక కార్మికులు, శాంతియుతంగా చేసే పోరాటంపై పోలీసు నిర్బంధం ప్రయోగిస్తున్నారు. పరిశ్రమల్లో చట్టబద్ధమైన పోరాటాలపై పోలీసు జోక్యం చేసుకోకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము.

గత నెలరోజులుగా పస్తులతో జీవిస్తూ, ఆందోళన బాటలో ఉన్న కార్మికులను తమరు జోక్యం చేసుకుని స్థానికులకు ఉద్యోగాలు చట్టం అమలు జరిపించాలని కోరుతున్నారు.

ఏడాది కిందట పర్మినెంటు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి ఉద్యోగాలలోకి తీసుకున్న యాజమాన్యం ఇప్పుడు తొలగింపులకు పూనుకున్నది. విద్యావంతులు, నైపుణ్యం కలిగిన అనేక మంది దూర ప్రాంతాలలో తమకున్న పర్మినెంటు ఉద్యోగాలను సైతం వదలి ఈ ఫ్యాక్టరీలో చేరారు.

తమ భవిష్యత్తు బాగుంటుందని నమ్మి చేరిన యువకులు ఉపాధి కోల్పోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమరు జోక్యం చేసుకుని న్యాయం చేయగలరని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి